RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 298 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్

శుక్రవారం 5 జూలై 2024

# ఏపీ అభివృద్ధికి సహకరించండి

## ప్రధాని మోదిని కోరిన సీఎం చంద్రబాబు.!

**-ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు భేటీ.**
**- పలు అంశాలపై సుమారు 30 నిమిషాలు పాటు చర్చ.**



ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ జులై 04:
దిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సమావేశమయ్యారు. ఈ నెల చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న వేళ రాష్ట్ర అవసరాలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసిన సీఎం హోంమంత్రి, ఆర్థికమంత్రి సహా పలువురు అమాత్యులతో భేటీ అయ్యారు.కేంద్రం నుంచి రాష్ట్రానికి సాయం కోరడమే అజెండాగా దిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి ఆర్థికసాయం సహా రాష్ట్ర పునర్ నిర్మాణానికి అవసరమైన సహకారంపై చర్చించారు. గత ప్రభుత్వ విధ్వంసంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రధానమంత్రికి నివేదించారు. కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి ఆర్థికసాయం కోరారు. మౌలిక వసతుల కల్పన, అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తిచేయడానికి తోడ్పాటు అదించాలన్నారు. అనంతపురం - అమరావతి ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం, కీలక రహదారుల మరమ్మతులు, పట్టణ, గ్రామీణ పేదల ఇళ్లు, జల్‌జీవన్ మిషన్ కింద ఇంటింటికీ తాగునీటి సరఫరా వంటి ముఖ్యమైన అంశాలపై ప్రధానమంత్రి ముందుచ్చారు.ప్రధానితో సమావేశానికి ముందు కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. చంద్రబాబు సహా కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్‌రెడ్డి, రాష్ట్ర ఎంపీలు, సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులకు పీయూష్ గోయల్ అల్పాహార విందు ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి అవసరమైన సహకారంపై పీయూష్‌తో చర్చించారు. విజయనగరం కలిశెట్టి ఎంపీ అప్పలనాయుడిని చంద్రబాబు అభినందించారు. లోక్‌సభ సభ్యుడిగా ప్రమాణానికి పార్లమెంటుకు సైకిల్‌పై అప్పలనాయుడు వెళ్లారు. నితిన్ గడ్కరీని కలిసి బయటికొచ్చాక చంద్రబాబుకు మంత్రులు చెప్పారు. అప్పలనాయుడిని పిలిచి చంద్రబాబు అభినందించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించారని ఎంపీతో సీఎం అన్నారు.

# కేంద్ర కేబినెట్ కమిటీల్లో టీడీపీకి ప్రాధాన్యం.!

**-రెండు కమిటీల్లో మంత్రి రామ్మోహన్ నాయుడుకు చోటు.**



ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ జులై 04:
కేంద్రంలో మూడోసారి అధికార బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీ సర్కారు.. మూడు వారాల తర్వాత కేబినెట్ కమిటీలను ఏర్పాటు చేసింది. దేశ భద్రత, పార్లమెంట్ వ్యవహారాలు సహా పలు కీలక కమిటీలను బుధవారం ప్రకటించింది. ఈ కమిటీలలో ఎన్డీఏ కూటమిలోని టీడీపీకి విశేష ప్రాధాన్యం దక్కింది. టీడీపీతో పాటు జేడీయూ, ఎల్జేపీ సహా ఇతరత్రా చిన్న పార్టీలకు కూడా బీజేపీ తగిన ప్రాధాన్యత కల్పించింది. దేశ భద్రత, రక్షణ శాఖ కొనుగోలు వ్యవహారాలు చూసే అత్యున్నత కమిటీలో ప్రధాని మోదీ హెడ్ గా, హోం, రక్షణ, ఆర్థిక శాఖల మంత్రులు మెంబర్లుగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబితా ప్రకారం.. కేంద్ర విమానయాన శాఖ మంత్రి, టీడీపీ నేత కింజరాపు రామ్మోహన్ నాయుడుకు రెండు కమిటీల్లో చోటు దక్కింది. పార్లమెంటరీ వ్యవహారాల కమిటీతో పాటు రాజకీయ వ్యవహారాల కమిటీలో ఆయన ఉన్నారు. అదేవిధంగా, రాజకీయ వ్యవహారాల కమిటీలో బొగ్గు గనుల శాఖ మంత్రి, టీబీజేపీ చీఫ్ కిషన్ రెడ్డికి చోటు దక్కింది. ఇక, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు పార్లమెంటరీ వ్యవహారాల కమిటీలో మోదీ చోటిచ్చారు.

## మేనమామగా ఉంటానంటూ చిన్నారుల నోళ్లుకొట్టిన జగన్.!


-గుడ్లు, చిక్కీల కాంట్రాక్టర్లకు రూ.178.5 కోట్ల బకాయిలు.
-బకాయిలు చెల్లించకపోవడంతో గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని పలు పాఠశాలల్లో గుడ్ల సరఫరా నిలిపివేత. -మంత్రి లోకేష్ సమీక్షలో వెల్లడైన విస్తుగొలిపే వాస్తవాలు.



2లో

## పీసీబీ దస్త్రాల దహనంపై

**ఉప ముఖ్యమంత్రి పవన్ ఆరా !**



**-దహనం చేసిన దస్త్రాల వివరాలు తక్షణమే అందించాలని ఆదేశించారు.!**
**-బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలకు ముందుకెళ్లాలని పవన్ ఆదేశాలు ఇచ్చారు.**

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 04:
కాలుష్య నియంత్రణ మండలి ఫైల్స్, రిపోర్టుల దగ్ధంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు. పీసీబీకి సంబంధించిన ఫైల్స్, రిపోర్టులను కృష్ణా నది కరకట్టపై దగ్ధం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దగ్ధం చేసిన ఫైల్స్, రిపోర్టులకు సంబంధించిన వివరాలను తక్షణమే అందించాలని ఆదేశించారు. ఈ దగ్ధం వెనక ఎవరెవరు ఉన్నారో విచారణ చేయాలని సూచించారు. ఇందుకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలకు ముందుకు వెళ్లాలని ఆదేశాలిచ్చారు. పీసీబీ కార్యాలయాల్లో ఫైల్స్, రిపోర్టులు ఏ మేరకు భద్రంగా ఉన్నాయి, భద్రపరచేందుకు అనుసరిస్తున్న విధానాలు ఏమిటో వెల్లడించాలని అధికారులకు స్పష్టం చేశారు.

# వైసిపి పై వ్యతిరేకత లేదు..

## బాబు అబద్దాల వల్లే ఓడిపోయాం.!

**-మాజీ సీఎం జగన్.**

ఆంధ్ర ప్రగతి నెల్లూరు జూలై 04:
మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి మీద టీడీపీ ప్రభుత్వం అన్యాయంగా అక్రమ కేసులు పెట్టారని, రాష్ట్ర వ్యాప్తంగా ఇదే కార్యక్రమాలు జరుగుతున్నాయని జగన్ ఆరోపించారు.నెల్లూరు జైల్లో ఉన్న పిన్నెల్లిని పరామర్శించిన జగన్ చంద్రబాబుపై తీవ్ర ఆరోపణలు చేశారు. గత ఐదేళ్లలో ఎప్పుడూ మీడియా ముందుకు రాని వైసీపీ అధ్యక్షుడు జగన్ ఏపీలో ఓటమి పాలైన తర్వాత మీడియా ముందుకు వచ్చి చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల ఫలితాల తర్వాత మీడియాతో మాట్లాడిన జగన్ మరోసారి మీడియా ముందుకు వచ్చి ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. ఏపీలో చంద్రబాబుకు ఓటేయలేదని వైసీపీ నాయకులు, కార్యకర్తల ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని, దొంగ కేసులు పెడుతున్నారని వైసీపీ అధ్యక్షుడు జగన్ ఆరోపించారు. వాళ్లే తమపై దాడి చేసి వాళ్లే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో దారుణంగా పరిపాలన సాగుతుందన్నారు.గత ఐదేళ్లలో వైసీపీ పరిపాలనలో వైసీపీ ప్రభుత్వంలో జగన్ ఏమి చేశాడో గుర్తు చేసుకోవాలన్నారు. కులం, మతం, ప్రాంతం చూడకుండా, ఏ పార్టీకి ఓటు వేశారో చూడకుండా ప్రతి పథకం, మంచి అర్హత మేరకు డోర్ డెలివరీ చేశామన్నారు.ప్రజల మనసులో మంచి స్థానం సంపాదించుకుని, మంచి చేయాలే తప్ప దౌర్జన్యాలు చేసి అన్యాయమైన కేసులు పెట్టి ఆస్తులు ధ్వంసం చేసి విధ్వంసం చేయకూడదన్నారు. ఇలాంటి రాజకీయాలు ఎప్పుడు నిలబడవని జగన్ అన్నారు. వీటితో తాత్కాలిక మేలు జరుగుతుందే తప్ప ఓట్లు వేసే సమయంలో ప్రజలు ఖచ్చితంగా గుర్తు పెట్టుకుంటారన్నారు. చంద్రబాబులో ఇకనైనా మార్పు రావాలన్నారు. ప్రజలు నీకెందుకు ఓటేశారని జగన్ ప్రశ్నించారు. వైసీపీ ప్రజల్లో



వ్యతిరేకత వల్ల ఓడిపోలేదని, ప్రజలకు మంచి చేసి కూడా తమ పార్టీ ఓడిపోయిందన్నారు.చంద్రబాబు మోసపూరిత ప్రచారాలను నమ్మి పదిశాతం ఓట్లు అటు మళ్లడం వల్ల చంద్రబాబు అధికారంలోకి వచ్చాడన్నారు. రైతులకు ఇస్తామన్న రైతు భరోసా ఎక్కడని ప్రశ్నించారు. ఖరీఫ్ మొదలైనా రైతు భరోసా లేదన్నారు. బడులు మొదలైనా అమ్మఒడి జాడ లేదన్నారు. రూ.15వేలు ఇస్తుంటే చంద్రబాబు వస్తే ఎంతమంది పిల్లలు ఉంటే అందరికి 20వేలు ఇస్తామన్నారు. తల్లికి వందనం డబ్బులు ఎక్కడని ప్రశ్నించారు. చంద్రబాబు గవర్నెన్స్ మీద దృష్టి పెట్టాలన్నారు. పాల్వాయ్‌గేట్ పోలింగ్ బూత్‌లో జరుగుతున్న అన్యాయం జరగడం చూడలేక ఎమ్మెల్యే పిన్నెల్లి ఈవిఎం పగులగొట్టారని, ఆయన్ని ఈవిఎం పగులగొట్టినందుకు జైల్లో పెట్టలేదన్నారు. ఆ ఘటన జరిగిన పదిరోజుల తర్వాత ఎమ్మెల్యే హత్యాయత్నం చేశాడని, వాళ్లు రిగ్గింగ్ చేస్తుంటే ఎమ్మెల్యే హత్యాయత్నం చేశారని కేసు పెట్టారని ఆరోపించారు.అబద్దాలు చెప్పడానికైనా హద్దుండాలి. పిన్నెల్లి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచాడని, మంచోడు కాబట్టే ప్రజలు ఆశీర్వదించారని, నాలుగుసార్లు గెలిపించారని అలాంటివ మంచి మనిషిని ప్రజలు తప్పుడు కేసులో ఇరికించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి ఉందని జగన్ ఆరోపించారు.**మిగతాది 2లో...**



## పిన్నెల్లి పరామర్శకు జగన్ రూ.25 లక్షలు ఖర్చు పెట్టాడు: అనిత.!

**-పిన్నెల్లిని కలిసేందుకు ములాఖత్‌లు ముగిసినా మానవతా దృక్పథంతో జగన్‌కు అనుమతిచ్చామని హోంమంత్రి అనిత అన్నారు.**

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 04:
ఈవీఎం ధ్వంసం చేసిన మాజీ ఎమ్మెల్యే జైలుకు వెళ్తే ఆయనను పరామర్శించడానికి జగన్ 25 లక్షలు ఖర్చు పెట్టారని హోంమంత్రి అనిత విమర్శించారు. ప్రతిపక్షంలోకి వచ్చాక జైల్లో ఉన్న పిన్నెల్లిని జగన్ హెలికాప్టర్‌లో వెళ్లి పరామర్శించారన్నారు.జైల్లో పిన్నెల్లికి ఇచ్చిన ములాఖత్?లు ముగిసిన తర్వాత కూడా మానవతా దృక్పథంతో జగన్?కు అనుమతి ఇచ్చామని హోం మంత్రి తెలిపారు. అనుమతి వచ్చే అవకాశం లేదని తెలిసి కూడా జగన్ వెళ్లారంటే గొడవ పెట్టుకోవడానికే వెళ్లినట్లు అర్ధమవుతోందని ఆమె పేర్కొన్నారు. జైలు నుంచి బయటకొచ్చిన జగన్ ఏదేదో మాట్లాడారని అన్నారు. ములాఖాత్?లపై జైళ్లశాఖ ఐజీ నుంచి సైతం నివేదిక తెప్పించుకుని పరిశీలిస్తామన్నారు. తనపై గత ప్రభుత్వం అట్రాసిటీ కేసులు పెట్టిందని, గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా పెట్టిన కేసులపై విచారణ చేస్తామన్నారు.


# మేనమామగా ఉంటానంటూ చిన్నారుల నోళ్లుకొట్టిన జగన్.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 04: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్ చెప్పేమాటలకు, చేసే పనులకు పొంతన ఉండదని మరోమారు తేటతెల్లమైంది. చిన్నారులకు మేనమామలా ఉండి వారి యోగక్షేమాలు చూసుకుంటానని చెప్పిన నాటి సిఎం జగన్మోహన్ రెడ్డి వాస్తవానికి విద్యార్థులు, చిన్నారులకు తీరని ద్రోహం చేశారు. మధ్యాహ్నభోజన పథకం అమలుపై సంబంధిత అధికారులతో గురువారం సెక్రటేరియట్ లో నిర్వహించిన సమీక్షలో చేదు నిజాలు వెల్లడయ్యాయి. గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ఇవ్వాల్సిన గుడ్డును ఇవ్వడం లేదని మంత్రి దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించిన లోకేష్ గురువారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులకు గుడ్ల పంపిణీ నిలిపివేతకు గత ప్రభుత్వ నిర్వాకమే కారణమని స్పష్టమైంది. రాష్ట్రవ్యాప్తంగా గుడ్ల కాంట్రాక్టర్లకు డిసెంబర్ నుంచి 112.5 కోట్ల రూపాయలు, చిక్కీల కాంట్రాక్టర్లకు గతఏడాది ఆగస్టు



నుంచి రూ.66 కోట్ల మేర జగన్ ప్రభుత్వం బకాయిలు పెట్టి వెళ్లిపోయింది. భారీగా బిల్లులు బకాయి పడటంతో గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని పలు పాఠశాలలకు గుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ గుడ్ల సరఫరా నిలిపివేశారు. వాస్తవం ఇలా ఉంటే టిడిపి ప్రభుత్వం వచ్చాక విద్యార్థులకు గుడ్ల పంపిణీ నిలిపివేశారంటూ వైసిపికి చెందిన నీలిమీడియా తప్పుడు ప్రచారం మొదలెట్టింది. విషయం తెలుసుకున్న మంత్రి నారా లోకేష్... దీనిపై సమీక్ష నిర్వహించి, గుడ్లు, చిక్కీలకు గత ప్రభుత్వం భారీగా బకాయిలు పెట్టి వెళ్లడంపై విస్మయం వ్యక్తంచేశారు. చిన్నారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా గుడ్లు, చిక్కీలను పంపిణీ చేయాలని, గత ప్రభుత్వం వదిలేసి వెళ్లిన బకాయిలను అతిత్వరలో చెల్లిస్తామని భరోసా ఇచ్చారు. గుడ్లు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లంతా మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలుచేసేందుకు సహకరించాలని కోరారు. ఈ సమీక్షలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, మధ్యాహ్న భోజన పథకం డైరక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఇదిలావుండగా...ఇటీవల విద్యాశాఖపై మంత్రి లోకేష్ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో గత ప్రభుత్వం విద్యాదీవెన, వసతిదీవెన పథకాల కింద రూ.3,480 కోట్లు బకాయిలు పెట్టడంతో వారి సర్టిఫికెట్లు వివిధ విద్యాసంస్థల్లో నిలచిపోయిన విషయం బట్టబయలైంది. మేనమామలా చూసుకోవడమంటే విద్యార్థులు, చిన్నారులను అవస్థల పాలుజేయడమా అని మంత్రి లోకేష్ అభిప్రాయపడ్డారు.

## సమాజ క్షేమాన్ని కోరుతూ పవన్ కల్యాణ్ సూర్యారాధన...



అమరావతి ఆంధ్ర ప్రగతి జూలై 4:
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గత కొన్నిరోజులుగా వారాహి అమ్మవారి దీక్షలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన సమాజ హితాన్ని కాంక్షిస్తూ సూర్యారాధన ఆచరిస్తున్నారు. విజ్ఞానాభివృద్ధికి, సుఖసంతోషాలకు, క్షేమానికి ప్రత్యక్ష భగవానుడు సూర్యుడు. అందుకే భారతీయ సంస్కృతిలో సూర్యారాధన ఒక భాగమైంది. ఈ నేపథ్యంలో, పవన్ కల్యాణ్ మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో సూర్యారాధన చేపట్టారు. వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదిత్య యంత్రం



ఎదుట ఆసీనుడైన పవన్ కల్యాణ్ సూర్య నమస్కార ప్రకరణం నిర్వహించారు. దీనికి సంబంధించిన ఫొటోలను జనసేన పార్టీ సోషల్ మీడియాలో పంచుకుంది.

# టీమిండియా ఆటగాళ్లకు ఘనంగా సన్మానం

ఆంధ్ర ప్రగతి జూలై 4:
టీ20 వరల్డ్ కప్ గెలిచిన టీమిండియా ఆటగాళ్లకు నేడు ముంబయిలో అపూర్వ రీతిలో ఆదరణ లభించింది. ఇక్కడి మెరైన్ డ్రైవ్ నుంచి ఆటగాళ్లను ఓపెన్ టాప్ బస్సులో ఊరేగింపుగా వాంఖడే స్టేడియానికి తీసుకువచ్చారు. అభిమానులు అంచనాలకు మించి తరలిరావడంతో మెరైన్ డ్రైవ్ ప్రాంతం జనసునామీని తలపించింది.
బస్ పై నిలుచున్న ఆటగాళ్లు ఫ్యాన్స్ కు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యా వరల్డ్ కప్ ను చేతబూని అభిమానులకు మరింత సంతోషం కలిగించారు. ఇక, వాంఖడే స్టేడియం చేరుకున్న టీమిండియా ఆటగాళ్లు మైదానంలో డ్యాన్సులు చేస్తూ తమ ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు.
కాగా, ఆటగాళ్లు పరేడ్ గా వస్తున్న సమయంలో... మెరైన్ డ్రైవ్ రోడ్డులో ఉన్న ఓ చెట్టుపై ఉన్న అభిమానిని చూసి టీమిండియా ఆటగాళ్లు ఉలిక్కిపడ్డారు. అతడు చీకట్లో, ఆ చెట్టు కొమ్మపై ఉండడంతో ఆటగాళ్లు కాస్త భయపడ్డారు.




### టీమిండియాకు రూ.125 కోట్ల నజరానా

వాంఖెడే స్టేడియంలో టీమిండియా ఆటగాళ్లను ఘనంగా సత్కరించారు. వారికి బీసీసీఐ రూ.125 కోట్ల నజరానా అందించింది. టీమిండియా క్రికెటర్లు మైదానంలోకి ప్రవేశించగానే, అభిమానులు నినాదాలతో హోరెత్తించారు.
వరల్డ్ కప్ గెలిచి భారత్ చేరుకున్నప్పటి నుంచి ఎక్కడికి వెళ్లినా తమకు అద్భుతమైన స్పందన వస్తోందని రోహిత్ శర్మ తెలిపాడు. ప్రజలు తమ కోసం ఎంతో ఉత్సాహంగా ఎదురుచూడడం సంతోషాన్ని కలిగించిందని చెప్పాడు. ఈ కప్ టీమిండియాకు చాలా ముఖ్యమైనదని, అయితే ఈ కప్ యావత్ భారతావనికి చెందుతుందని రోహిత్ శర్మ పేర్కొన్నాడు.
ముంబయి వాంఖెడే స్టేడియంలో విరాట్ కోహ్లీ మాట్లాడుతూ... రోహిత్ శర్మ, తాను గత 15 ఏళ్లుగా



కలిసి ఆడుతున్నామని, అయితే, మొదటిసారిగా రోహిత్ శర్మ ఎంతో ఎమోషనల్ కావడం చూశానని వెల్లడించాడు. రోహిత్ శర్మ ఏడుస్తున్నాడు, నేను కూడా ఏడుస్తున్నాను... మా ఇద్దరి మధ్య ఎన్నో భావోద్వేగాలు ఉప్పొంగాయి... టీ20 వరల్డ్ కప్ ఫైనల్ ను ఎప్పటికీ మర్చిపోను అంటూ కోహ్లీ వివరించాడు.టీమిండియా కోచ్ రాహుల్ ద్రావిడ్ మాట్లాడుతూ... గత వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో టీమిండియా ఓటమి తర్వాత కోచ్ గా తప్పుకుందామని అనుకున్నానని వెల్లడించాడు. అయితే, మనం మరొక్కసారి కలిసి పనిచేద్దామా అంటూ రోహిత్ శర్మ ఫోన్ చేసి మాట్లాడాడని, తన జీవితంలో బెస్ట్ ఫోన్ కాల్స్ లో అదొకటి అని ద్రావిడ్ వివరించాడు.

# వైసిపి పై వ్యతిరేకత లేదు..

## బాబు అబద్దాల వల్లే ఓడిపోయాం.!

(మొదటి పేజీ తరువాయి)

కారంపూడి ఘటన జరిగింది ఎన్నికలు పూర్తయ్యాక జరిగిందన్నారు. కారంపూడిలో టీడీపీ చేసిన ఆకృత్యాలకు ఎస్సీ కుటుంబం మహిళలు ఇబ్బంది పడుతుంటే వారిని పరామర్శించడానికి మర్నాడు డిఎస్పీ అనుమతితో ఎమ్మెల్యే బయల్దేరితే అతడిని అడ్డగించినపుడు గొడవ జరిగిందన్నారు. సిఐ నారాయణ స్వామి అనే సిఐను ఎమ్మెల్యే పిన్నెల్లి కనీసం చూడలేదని అయినా ఆయనపై కేసులు పెట్టారని ఆరోపించారు. ఇద్దరు వేర్వేరు ప్రదేశాల్లో ఉంటే ఎమ్మెల్యే సిఐపై హత్యాయత్నం కేసు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. మే14న ఘటన జరిగితే మే23న తప్పుడు కేసులు పెట్టారని జగన్ ఆరోపించారు.చంద్రబాబు ఒక రెడ్ బుక్, లోకేష్ ఒక రెడ్ బుక్, ప్రతి ఒక్కరు రెడ్ బుక్ పెట్టుకుని, దారుణంగా, అన్యాయంగా ప్రవర్తిస్తున్నారని, ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని జగన్ ఆరోపించారు. పోలీసులు దొంగ కేసులు పెడుతున్నారని, వాళ్లే కొట్టి దొంగ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేలు స్వయంగా జేసీబీలు తీసుకువెళ్లి బిల్డింగులు పగులగొడుతున్నారని ఆరోపించారు.
ఎల్లకాలం మీ ప్రభుత్వమే ఉండదని, ప్రజలు ఖచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. చేతనైతే ప్రజల మనసులు గెలవాలని, ఈ మాదిరి కొనసాగితే రాష్ట్రంలో తప్పుడు సంప్రదాయానికి నాందిపలికిన వాడు అవుతారన్నారు. ఏదైతే చంద్రబాబు విత్తితే అదే పండుతుందన్నారు. రేపు ఇదే పరిస్థితి మీ పార్టీ కార్యకర్తలకు జరుగుతందని హెచ్చరించారు. ఎవరు తప్పు చేసినా తప్పని వారించాలన్నారు. దీనికి చంద్రబాబు ఫుల్ స్టాప్ పెట్టాలన్నారు. తామేమి వీటిని ఆపాలని కోరడం లేదని చంద్రబాబును హెచ్చరిస్తున్నామన్నారు.

# పిన్నెల్లి ఏమైనా గాంధీ మహాత్ముడా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 04:
ఈవీఎం ధ్వంసం, హత్యాయత్నం కేసులో అరెస్టయి నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం కలిశారు.సుమారు అరగంటకుపైగా ములాఖత్ అయ్యారు. అనంతరం ఆయన బయటికొచ్చి మీడియాతో మాట్లాడిన వ్యాఖ్యలపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి



శ్రీనివాసులు రెడ్డి కౌంటర్ ఇచ్చారు. జగన్ అధికారం పోయిన ఫ్రెస్టేషన్‌లోనే నెల్లూరు జైల్ దగ్గర అలా మాట్లాడారన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా పిన్నెల్లిపై కేసులు నమోదు అయ్యాయని, చంద్రబాబు సీఎంగా ప్రమాణస్వీకారం చేయకముందే ఎన్నికల సంఘం పిన్నెల్లిపై కేసులు పెట్టిందన్నారు. రాజారెడ్డి రాజ్యాంగం పోయి... ఇప్పుడు ఏపీలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు అవుతుందన్నారు. జగన్ ప్రజలకు మొహం చూపించలేక జైల్లో ఉన్న ఖైదీలకు మొహం చూపిస్తున్నారన్నారు. పిన్నెల్లి ఏమైనా గాంధీ మహాత్ముడా.. చంద్రబాబును హెచ్చరించే అర్హత జగన్‌కు లేదని శ్రీనివాసులు రెడ్డి అన్నారు.కాగా నెల్లూరు సెంట్రల్ జైలు బయట జగన్ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలపై జనం ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ మాటలు మాట్లాడుతున్నది జగనేనా..? అంటూ ఆశ్చర్యపోతున్న పరిస్థితి నెలకొంది. పిన్నెల్లిపై పోలీసులు అక్రమ కేసులు పెట్టారని జగన్ వ్యాఖ్యానించారు. టీడీపీకి ఓటేయలేదన్న కారణంతో అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు.కాగా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పాల్వాయ్ గేట్ పోలింగ్ కేంద్రంలో స్వయంగా ఈవీఎంను పిన్నెల్లి ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన జిల్లా కోర్టు మొదలుకుని సుప్రీం కోర్టు వరకూ వెళ్లింది. ఇక కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏ రేంజిలో హెచ్చరించిందో అందరికీ తెలిసిందే. కానీ జగన్ మాత్రం అక్రమంగా అరెస్ట్ చేశారని చెప్పడం గమనార్హం.

# భారత నగరాల్లో స్వల్పకాలిక వాయుకాలుష్యంతో ఏటా 33 వేల మంది బలి

### లాన్సెట్ హెల్త్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనంలో వెల్లడి



అమరావతి ఆంధ్ర ప్రగతి జూలై 4:
భారత్‌లోని పది ప్రధాన నగరాల్లో స్వల్పకాలిక వాయు కాలుష్యానికి ఏటా సుమారు 33 వేల మంది బలవుతున్నట్టు లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ అనే జర్నల్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం తేల్చింది. సస్టెయినబుల్ ఫ్యూచర్స్ కొలాబొరేటివ్, అశోకా యూనివర్సిటీ, సెంటర్ ఫర్ క్రానిక్ డిసీజ్ కంట్రోల్, స్వీడెన్‌కు చెందిన కెరలిన్స్కా ఇన్‌స్టిట్యూట్, హార్వర్డ్ యూనివర్సిటీ, బోస్టన్ యూనివర్సిటీలు సంయుక్తంగా ఈ అధ్యయనం నిర్వహించాయి. 2008-2019 మధ్య కాలంలో పీఎమ్ 2.5 సూక్ష్మ ధూళి కణాల ప్రభావం కారణంగా సంభవించిన మరణాలపై ఈ అధ్యయనం నిర్వహించారు.ఈ అధ్యయనం ప్రకారం, ఢిల్లీలో అత్యధికంగా ఏటా 12 వేల మంది వాయు కాలుష్యానికి బలయ్యారు. బెంగళూరులో ఏటా 2100 మంది, చెన్నైలో 2900 మంది, కోల్‌కతాలో 4700 మంది, ముంబైలో 5100 మంది ఏటా వాయు కాలుష్యం కారణంగా మరణిస్తున్నారు. సిమ్లాలో వాయుకాలుష్య సంబంధిత మరణాల సంఖ్య దేశంలోనే అత్యల్పంగా ఏటా 59గా ఉన్నట్టు అధ్యయనం తేల్చింది. ధూళికణాల్లో ప్రతి 10 మైక్రోగ్రాముల పెరుగుదలకు మరణాల శాతం 1.17 శాతం పెరుగుతోందని తేలింది. భారత్ అనుసరిస్తున్న ప్రమాణాల ప్రకారం ప్రస్తుతం గాల్లో క్యూబిక్ మీటరుకు 60 మైక్రోగ్రాముల సూక్ష్మధూళి కణాలతో ప్రమాదం ఏమీ ఉండదు. అయితే, ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణమైన క్యూబిక్ మీటరుకు 15 మైక్రోగ్రాముల సంఖ్య కంటే చాలా ఎక్కువని అధ్యయనకారులు తేల్చారు. ప్రభుత్వం ఈ పరిమితిని మరింత తగ్గించి ప్రమాణాలను కఠినతరం చేయాలని సూచించారు. ప్రజలను వాయుకాలుష్యం నుంచి తగ్గించేందుకు ఇది అత్యవసరమని అన్నారు. వాయుకాలుష్యం తక్కువగా ఉన్నట్టు భావించే ముంబై, బెంగళూరు, కోల్‌కతా, చెన్నై నగరాల్లో కూడా మరణాలు అధికంగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. గాల్లో సూక్ష్మ ధూళికణాలు క్యూబిక్ మీటరుకు పది మైక్రోగ్రాములు పెరిగితే మరణాల్లో 1.42 శాతం పెరుగుదల నమోదవుతుందని గత అంచనా కాగా ప్రస్తుత అంచనాలు 3.57 శాతానికి చేరుకున్నాయని తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 5 జూలై 2024

# నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో శ్రీ అల్లూరి సీతారామరాజు గారి 127 వ జయంతి వేడుకలు

## -ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీకె.రఘువీర్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 04: నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి విప్లవ వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు 127 వ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నమస్సుమాంజలి అర్పించారు.



ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర చరిత్రలో అల్లూరి సీతారామరాజు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయంగా మిగిలిపోయిందని ఈయన 1897 జులై 4వ తేదీన పశ్చిమగోదావరి జిల్లా భీమవరం వద్ద ఉన్న పాండ్రంగి గ్రామంలో వెంకట రామరాజు సూర్యనారాయణమ్మ దంపతులకు జన్మించాడు.సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మిన వ్యక్తి స్వతంత్రం కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడుగా చరిత్రలో నిలిచిపోయాడని ,కేవలం 27 ఏళ్ల వయసులోనే నిరుపేదల ,నిరక్షరాస్యుల ,అమాయకులైన అనుచరులతో చాలా తక్కువ యుద్ధ పరికరాలతో బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి వారికి ముచ్చెమటలు పట్టించి వీరమరణం పొందిన మన్యం వీరుడు మన అల్లూరి సీతారామరాజు. నేడు ఆయన 127 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుందాం. అంటూ ఎస్పీ తన విధి నిర్వహణలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లాలో అల్లూరి సీతారామరాజు పర్యటించిన ప్రదేశాలను, బ్రిటిష్ వారికి నిరంకుశ పాలనకు ఎదురొడ్డి స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా ఆయుధాల సమీకరణ కొరకు అల్లూరి సీతారామరాజు పోలీస్ స్టేషన్ పై దాడి చేసిన ప్రదేశాలను తాను అక్కడ పనిచేస్తున్న సమయంలో సంచరించడం జరిగిందని తన అనుభవాలను సిబ్బందితో పంచుకుంటూ ప్రజల కోసం తన ప్రాణాలను అర్పించిన గొప్ప మహనీయుడు స్వాతంత్ర సమరయోధుడు శ్రీ అల్లూరి సీతారామరాజు అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పి కె. ప్రవీణ్ కుమార్, ఏ ఆర్ డి .ఎస్ .పి శ్రీనివాసులు, డి పి ఓ కార్యాలయ అధికారులు నిజాముద్దీన్, ఖాదర్ వలీ,ఎస్పీ సీసీ నాగరాజు, ఇన్స్పెక్టర్లు రవీంద్ర, చంద్రబాబు నాయుడు,రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, నాగభూషణం పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు ఏ ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు.

## -జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల,జూలై 04: స్వాతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలకులతో విరోచిత పోరాటం చేసి అసువులు బాసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.



గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ ఎ. పద్మజ పూలమాలలు వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 27 సంవత్సరాల వయసులోనే అన్ని విద్యలు సముపార్జించి, వ్యక్తిగత సుఖం కోసం కాకుండా స్వాతంత్రం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. ఆనాడు ప్రజలు పడుతున్న కష్టాలను చూసి ప్రజల విముక్తి కోసం బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొన్న ధైర్యశాలి భావితరాలకు ఆదర్శం కావాలన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఆంధ్ర రాష్ట్రం నుండి అల్లూరి సీతారామరాజు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డిలు స్వాతంత్ర సాధన కోసం చేసిన పోరాటాల డాక్యుమెంటరీ చిత్రీకరణ చేసి భావితరాలకు తెలియజేసే విధంగా చేయడం జరిగిందన్నారు. మన్యం ప్రాంతాలలో అక్కడి నివాసితులను దురలవాట్లకు దూరం చేసి వాళ్ళందరినీ ఒక తాటికి తీసుకుని వచ్చి యుద్ధ నైపుణ్యంలో శిక్షణ నేర్పించి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించే తీసుకువచ్చారన్నారు. అతి తక్కువ వనరులు ఉన్నప్పటికీ ఆత్మ స్థైర్యంతో బ్రిటిష్ పాలకులతో పోట్లాడిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి శివప్రసాద్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు విరివిగా రుణాలు ఇవ్వండి

### -ప్రాధాన్యతా రంగాలకు లక్ష్యం మేరకు రుణాలు అందించండి.

### -బ్యాంకర్ల సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 4: జిల్లాలో సీసీఆర్సీ కార్డులు మంజూరు చేసిన 22,740 మంది కౌలు రైతులకు పెద్దఎత్తున రుణాలు అందించి ఆదుకోవాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి బ్యాంకర్లను సూచించారు.

గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా బ్యాంకర్ల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యుబిఐ డిప్యూటీ రీజినల్ మేనేజర్ సురేందర్ గౌడ్, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ రాజేష్ కె మహాన, నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ సుబ్బారెడ్డి, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులందరికీ పంట రుణాలు మంజూరు చేయడంతో పాటు జిల్లాలోని 22,748 మంది కౌలు రైతులకు మరింత చేయూతనందించి పెద్ద ఎత్తున రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లను సూచించారు. అలాగే ఆర్ఓఎఫ్ఆర్ కింద పట్టాలు ఇచ్చిన రైతులకు కూడా రుణాలు అందజేసి ఆదుకోవాలన్నారు. అదే విధంగా పాడిపరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని కావున ఈరంగంలో కూడా తగిన రుణాలు అందించాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు, ఉపాధి యూనిట్ల స్థాపన, చిన్న మధ్య తరహా, విద్య, గృహ, రుణాలతో పాటు ఇతర ప్రాధాన్యత రంగాలలో అర్హులైన వారందరికీ రుణాలు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. పరిశ్రమ యూనిట్ల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి ఉపాధి కల్పనకు తోడ్పాటు అందించాలన్నారు. పీఎంఈజీపి, ముద్ర స్కీము, రుణాలకు సంబంధించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతోపాటు అర్హులైన వారందరికీ రుణాల అందించడంలో బ్యాంకర్లు పూర్తి సహకారం అందించాలన్నారు. గ్రామసభలు నిర్వహించి బ్యాంకు రుణాలపై ప్రజలు, రైతుల్లో అవగాహన కల్పించాలని బ్యాంకర్లను, వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంలో 18,258 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద 780 కోట్ల లక్ష్యాన్ని అధిగమించి 1406 కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేసి180 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. అలాగే పంట రుణాల కింద 5384 కోట్లు, మొత్తం వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రుణాలు 8672 కోట్లు, సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమల రుణాల కింద 1335 కోట్లు, మైక్రో ఎంటర్ప్రైజెస్ కింద 987 కోట్లు, విద్యా రుణాల కింద 46 కోట్లు, గృహ రుణాల కింద 57 కోట్లు, ప్రాధాన్యత రంగాలకు 10,953 కోట్లు మంజూరు చేసినట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. రిజర్వ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం విద్యను అభ్యసించే విద్యార్థులకు విరివిగా రుణాలు ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.అంతకుముందు ఎల్డీఎం రవీంద్ర కుమార్ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణాల ప్రణాళిక అమలులో మార్చి 31 నాటికి నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించినట్లు వివరించారు.ఈ రుణ ప్రణాళికలో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ, పారిశ్రామిక ఇతర ఉపాధి రంగాలకు మంజూరు చేసిన రుణ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, ఎస్బిఐ తదితర బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు, అన్ని సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహానందీశ్వరుని సేవలో ఎమ్మెల్యే బుడ్డా పూజలు.

ఆంధ్ర ప్రగతి మహానంది, జూలై 04: మహానంది పుణ్యక్షేత్రంలో గురువారం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు. ముందుగా వీరికి ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఈఓ శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరి రామలింగారెడ్డి, మండల అధ్యక్షులు బుడ్డారెడ్డి యశస్విని, ఎస్ఐ నాగేంద్రప్రసాద్, ఆలయ ఏఈఓ లు, ఓ వెంకటేశ్వర్లు, మధు, మహానంది మండల టిడిపి నాయకులు, ఉల్లి మధు, నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, జనార్దన్ రెడ్డి, గాజులపల్లి మహేశ్వర్ రెడ్డి, రవి స్వామి, సర్పంచ్ అస్లాం భాష, మల్లికార్జున,టిడిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# చిరుత పులిని వెంటనే బంధించాలి.

ఆంధ్ర ప్రగతి మహానంది, జూలై 04: మహానంది పుణ్యక్షేత్రం పరిసరాల్లో సంచరిస్తున్న చిరుత పులిని వెంటనే బంధించాలని దండోరా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహానంది క్షేత్రంలో నెల రోజులుగా చిరుత పులి సంచారం కలకలం రేపుతుందని, ఎవరికి ఏ ప్రాణహాని జరగక ముందే దానిని, అటవీ శాఖ అధికారులు స్పందించి బంధించాలన్నారు. మహానంది క్షేత్రం చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని, లేదా చిరుత పులిని బంధించాలని తెలిపారు.నల్లమల్ల అడవి ప్రాంతంలోని పచ్చర్ల గ్రామంలో షేక్ మెహరున్నీసా అనే మహిళపై చిరుత పులి దాడి చేసి తీవ్రంగా గాయపరిచి చంపిందని, కట్టెలు అమ్ముకొని జీవనం సాగించేదని, ఆమె పిల్లలు అనాధలుగా మారారని, వారిని అటవీశాఖ వారు ఆదుకోవాలని తెలిపారు. అక్కడ చిరుత పులిని బోనులో బంధించి తిరుపతి జూకు ఎలా తరలించారో, అదేవిధంగా మహానందిలో సంచరిస్తున్న చిరుత పులిని బోను ఏర్పాటు చేసి, చిరుతను బంధించి, చిరుత పులిని తరలించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శేషు, టిడిపి నాయకులు రంగస్వామి , బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు క్రుపానందం ,ఎమ్మార్పీఎస్ మహానంది మండల అధ్యక్షుడు మధు పాల్గొన్నారు.



# నంద్యాల లో విద్యా సంస్థల బంద్ విజయవంతం

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 04: నీట్ పరీక్ష నిర్వహించడంలో ఎన్టిఏ సంస్థ తీవ్రంగా విఫలం చెందిందని వెంటనే కేంద్ర ప్రభుత్వం ఎన్టీఎ సంస్థను రద్దు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.

అనంతరం ఈరోజు నంద్యాల లోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించడం జరిగింది.




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ ని వ్యతిరేకిస్తూ అలాగే నెట్ ఎగ్జామ్ గ్రేస్ మార్కులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బందులో భాగంగా నంద్యాల పట్టణంలోనే ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలు నిర్వహించడం జరిగిందని తెలిపారు నీట్ పరీక్ష పేపర్ను 30 లక్షలకు అమ్ముకొని బహిరంగంగా మేము అమ్ముకున్నాం అని చెప్పినా కూడా ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అని తెలిపారు పేద విద్యార్థులు మెడికల్ విద్యను అభ్యసించాలని లక్షలకు లక్షలు కోచింగ్ కు వెచ్చించి నీట్ ఎగ్జాం రాస్తే ఎగ్జామ్ పేపర్ లీక్ చేయడమంటే పేద విద్యార్థుల కడుపు కొట్టడమే పనిగా పెట్టుకున్నట్లు అర్థమవుతుంది కావునకేంద్ర ప్రభుత్వం వారి ఆధీనంలో ఉన్న ఎన్టిఏ సంస్థను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం నీట్ పేపర్ లీకేజ్ పై నిర్లక్ష్యం వహించిన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను వెంటనే మంత్రి వర్గం నుంచి బర్త్ రఫ్ చేయాలని కోరుతున్నాం నీట్ ఎగ్జాం ను రద్దుచేసి మళ్లీ పకడ్బందీగా నీట్ ఎగ్జాం నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం నీట్ ఎగ్జాం రాసిన 40 లక్షల మంది విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలని ఎన్ టి ఏ సంస్థను రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో నిర్వహించాలని కోరుతున్నాం.

# అపరిశుభ్రంగా అంగన్వాడీ కేంద్రం పరిసరాలు

ఆంధ్ర ప్రగతి మహానంది, జూలై 04: మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని సచివాలయం 1 వద్ద అంగన్వాడీ కేంద్రం పరిసరాల్లో అపరిశుభ్ర వాతావరణం ఉంది. పిచ్చి చెట్లు పెరిగిపోవటంతో, విషపు పురుగులు సంచరించే ప్రమాదం ఉంది. పిల్లలు రాకపోకలు సాగించేటప్పుడు, ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని పిల్లల తల్లిదండ్రులు తెలిపారు. అంగన్వాడి కేంద్రం పరిసరాల్లో పెరిగిన పిచ్చి చోట్లను, తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## నంద్యాల ఆటోనగర్ నందు వీధి దీపాలను ఏర్పాటు చేయించిన ఎన్ఎండి ఫిరోజ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 04:
ఇటీవల నారా చంద్రబాబు నాయుడు ఆటోనగర్ కమిటీ ఆహ్వానం మేరకు ఆటోనగర్ కు విచ్చేసిన ఎన్ ఎండి ఫిరోజ్ దృష్టికి కమిటీ నాయకులు ఆటోనగర్ నందు వీధి దీపాలు లేకపోవడంతో రాత్రుళ్లు విషసర్పాలు తరుచూ తిరుగుతుండటంతో పని చేసుకోవడానికి కార్మికులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని వీధి దీపాలను ఏర్పాటు చేయ్యాలని విన్నవించుకోవడం జరిగింది. ఎన్ ఎండి ఫిరోజ్ అక్కడిక్కడే ప్రభుత్వ అధికారులకు ఫోన్ ద్వార వెంటనే ఆటోనగర్ నందు వీధి దీపాలను ఏర్పాటు చెయ్యాలని కోరడంతో అధికారులు స్పందించి వారం తిరగకముందే మొత్తం ఆటో నగర్ నందు వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆటోనగర్ కమిటీ నాయకులు ఎన్ ఎండి ఫిరోజ్ దృష్టికి తీసుకువచ్చిన సమస్యను ఎటువంటి కాలయాపన చెయ్యకుండా పరిష్కరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.



## విత్తన శుద్ధి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు

ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 04:?
మొదటగా మహాలక్ష్మి అగ్రో సీడ్స్ విత్తన శుద్ధి కేంద్రంలో ఆకస్మిక తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి. తనిఖీలో భాగంగా మొదటగా విత్తన శుద్ధి కేంద్రాలలో విత్తనం ప్రోసెసింగ్ విదానాన్ని మరియు ప్యాకింగ్ విదానాన్ని పరిశీలించారు..తర్వాత విత్తనశుద్ధి కేంద్రంలోని అన్ని రిజిస్టర్ తనిఖీ చేసి మహా లక్ష్మి ఆగ్రో సీడ్స్ నందు నాణ్యత ప్రమాణాలను తెలుసుకోవడానికి 5 వరి విత్తన నమూనాలు తీసి విత్తన ప్రయోగశాలకు పంపించారు. తదుపరి యజమానులు అందరూ కచ్చితంగా ఫౌండేషన్ రిజిస్టర్ మరియు బ్రిడర్ రిజిస్టర్ నిర్వహించాలని పలు సూచనలు చేయడం జరిగింది. వ్యవసాయ అధికారి ప్రసాద రావు మాట్లాడుతూ ప్రోసెసింగ్



చేసుకునే వారు ప్రభుత్వం నుండి అనుమతి పొందిన రకాలను మాత్రమే మార్కెటింగ్ చేసుకోవాలని ప్రాసెస్సింగ్ ప్లాంట్ రిజిస్టర్,డిస్పాచ్ రిజిస్టర్ బ్రీడర్ రిజిస్టర్ కచ్చితంగా సక్రమంగా నిర్వహించాలని,దేవిధంగా విత్తనాలు ప్రోసెసింగ్ చేసేప్పుడు కల్తీలు లేకుండా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని,అదేవిధంగా ప్యాకింగ్ చేసేప్పుడు కూడా ఒక రకంలో ఇంకో రకం విత్తనాలు కలవకుండా జాగ్రత్త పడాలని, విత్తన బాగ్స్ పై ఆ రకం ప్రమాణాలు అన్ని ఉండేలా చూస్కోవాలని చెప్పడం జరిగింది. విత్తన చట్టం 1966 కి అనుగుణంగా వ్యాపారం చేసుకోవాలని లేనిచో విత్తన చట్టం 1966 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.

# దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం

-ఎన్ టి ఏఏజెన్సీ ని రద్దు చెయ్యాలి.
-కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చెయ్యాలి.
-పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 04:
నంద్యాల పట్టణంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నంద్యాల విద్యాసంస్థలు బంద్ విజయవంతం చేయడం జరిగింది. నంద్యాల పట్టణంలో పద్మావతి నగర్ సర్కిల్ నుండి శ్రీనివాస్ సెంటర్కు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో నిర్వహించారు.

అనంతరం పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి. రఫీ , నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్, రాష్ట్ర నాయకులు రమేష్ నాయక్, జిల్లా కార్యదర్శి నాగార్జున,పట్టణ కార్యదర్శి శివ,జిల్లా అధ్యక్షులు కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు షాహీద్,సహాయ కార్యదర్శి బాలాజీ,AISF జిల్లా కోశాధికారి సురేష్,మాట్లాడుతూ నీట్ పరీక్ష ఫలితాలు నోటిఫికేషన్ నియమ నిబంధనల ప్రకారం జూన్ నెల 14న విడుదల కావాల్సి ఉండగా పరీక్షల నిర్వహణలో లోపాలు బయటకు రాకుండా ఎన్నికల ఫలితాలు విడుదలైన రోజు జూన్ నెల 4వ తేదీన విడుదల చేయడం అనేక అనుమానాలకుదారితీస్తున్నాయని తెలిపాడు. పరీక్షలో విద్యార్థులకు చిత్ర విచిత్రమైన మార్కులు వచ్చాయని కొంత మంది విద్యార్థులకు 718, 719 మార్కులు ఎలా వచ్చాయని ఎన్టిటిఏ ఏజెన్సీని ప్రశ్నించారు. యూజీసీ మాత్రం గ్రేస్ మార్కులు కలిపామని చేతులు దులిపెసుకునే ప్రయత్నం వేస్తూ దాటివేసే ధోరణిలో ఉందన్నారు. అలాగే గ్రేస్ మార్కులు కలపాలని నీట్ యూజ్ నియమ నిబంధనలలో లేకున్నా ఎలా కలిపారని ప్రశ్నించారు. ఇప్పటికి విడుదలైన 1 పరీక్ష




ఫలితాలలో ఒకే పరీక్ష కేంద్రంలో వరుసగా ఉన్న విద్యార్థులకు ఒకే విధంగా మార్కులు రావడం ప్రవేశ పరీక్ష లోపాలను ఎత్తిచూపుతుందన్నదని తెలిపారు పేపర్ లికేజీ అయిందని వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం. ఎన్డీఏ విచారణ చేపట్టకుండా విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకునే విద్యార్థులకు అన్యాయం జరుగుతున్నరని వారు వాపోయారు. అలాగే నీ ప్రవేశ పరీక్షను కేవలం హిందీ, ఇంగ్లీష్లో నిర్వహించడం వలన దక్షణాది రాష్ట్రాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వక్షం చేశారు. నీట్ యూజీ పరీక్షను స్థానిక బాషలలో కూడా నిర్వహించి దక్షణాన్ని రాష్ట్రాల ప్రజలకు న్యాయం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా నీట్ యూజ్ ప్రవేశ పరీక్షను నిర్వహించాలని, అక్రమాలపై వస్తున్న ఆరోపణలను పరిగణలోకి విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కేంద్రీకత విద్యా వ్యవస్థను రద్దు వ్యవస్థను రద్దు చేయాలని రాష్ట్ర హక్కులను హరించవద్దని హెచ్చరించారు. ఇప్పటికైనా నీట్ పరీక్షలు లీకేజ్ పై దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా తక్షణమే స్పందించి నీట్ మీధ తమ వ్యఖరి స్పష్టం చేయాలన్నారు. ప్రభుత్వం దోషులను కఠినంగా శిక్షించకుంటే, ఆందోళన కార్యక్రమం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి యువజన సంఘం నాయకులు కిరణ్ హరి రఫీ వినయ్ చందు తను వినయ్ హరి కృష్ణ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ 75వ జయంతిని ఘనంగా నిర్వహించబోతున్నాం: పేర్ని నాని

అమరావతి ఆంధ్ర ప్రగతి జూలై 4:
జులై 8న దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి. రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించబోతున్నామని మాజీ మంత్రి పేర్ని నాని వెల్లడించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, వైఎస్సార్ జయంతి రోజున వైసీపీ శ్రేణులు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం, రక్తదానం, పుస్తకాల పంపిణీ తదితర కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. వైఎస్సార్ ను ఆరాధించేవాళ్లు ఈ కార్యక్రమాల్లో పాల్గొనవచ్చని తెలిపారు. ఆ మేరకు జగన్ ఆదేశించారని పేర్ని నాని వెల్లడించారు. వైఎస్సార్ ఆశయాలు, సిద్ధాంతాల స్ఫూర్తితోనే వైసీపీ ఏర్పడిందని... వైఎస్సార్ భావజాలం ఆధారంగానే పార్టీ ముందుకు నడుస్తోందని వివరించారు.
అటు, ఏపీ కాంగ్రెస్ కూడా వైఎస్ 75వ జయంతి వేడుకలను భారీ ఎత్తున నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. విజయవాడలో జరిగే కార్యక్రమానికి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, రెండు తెలుగు రాష్ట్రాల కాంగ్రెస్ ప్రముఖులు, కర్ణాటక కాంగ్రెస్ నేతలు కూడా హాజరు కానున్నారు.
వైఎస్సార్ 75వ జయంతి వేడుకలకు రావాలంటూ షర్మిల ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలను కూడా ఆహ్వానించారు.




## చట్టపరమైన నిబందనలు పాటించండి

అమరావతి ఆంధ్ర ప్రగతి జూలై 4:
వైసీపీ కార్యాలయాలు కూల్చివేస్తున్నారంటూ ఆ పార్టీ నేతలు దాఖలు చేసిన పిటిషన్లను విచారించిన ఏపీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఖాళీ చేసింది. కూల్చివేతల్లో చట్టపరమైన నిబంధనలు పాటించాలని సూచించింది. అలాగే, ప్రతి దశలోనూ వైసీపీ తరపున వాదనలు వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని పేర్కొంది. అంతేకాదు.. 2 నెలల్లో భవనాల అనుమతులు, ఆధారాలు, రికార్డులు అధికారుల ముందు ఉంచాలని వైసీపీని న్యాయస్థానం ఆదేశించింది. తగినంత సమయం ఇచ్చి వివరణ తీసుకున్నాక కట్టడాల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించడం జరిగింది. ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా, ప్రమాదకరంగా ఉంటే తప్ప కూల్చివేత వంటి నిర్ణయాలు తీసుకోవద్దని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ వ్యాజ్యాలపై విచారణను హైకోర్టు మూసివేసింది.




# పిన్నెల్లిని పరామర్శించుకో... అంతవరకే... మా జోలికి రావొద్దు

### జగన్ కు మంత్రి రాంప్రసాద్ వార్నింగ్
### అభివృద్ధికి పాతరేసిన నువ్వా మా నాయకుడ్ని విమర్శించేది అంటూ రాంప్రసాద్ ఫైర్

అమరావతి ఆంధ్ర ప్రగతి జూలై 4:
నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని నేడు జగన్ పరామర్శించారు. జైలు వెలుపల మీడియాతో మాట్లాడుతూ జగన్ టీడీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ వ్యాఖ్యలపై ఏపీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి బదులిచ్చారు.
ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి, పోలింగ్ బూత్ లోకి చొరబడి అక్కడున్న ఈవీఎంను పగులగొట్టిన కేసులో ముద్దాయిగా ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించేందుకు జగన్ నేడు నెల్లూరు జైలుకు వెళ్లారని వెల్లడించారు. ఈ సందర్భంగా తాను కొన్ని అంశాలను ఎత్తిచూపదలుచుకున్నానని మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

"ఇవాళ మీరు మాజీ ముఖ్యమంత్రి హోదాలో నెల్లూరు జైలుకు వెళ్లారు. ఇవాళ జగన్ జైలుకు వెళ్లి పరామర్శించింది వైసీపీ మాజీ ఎమ్మెల్యేని మాత్రమే కాదు... పవిత్రమైన ఎన్నికల వ్యవస్థను ధిక్కరించిన వ్యక్తిని. పోలింగ్ బూత్ లోకి వెళ్లి ఈవీఎంను పగులగొట్టడమే కాకుండా, అక్కడే ఉన్న పోలింగ్ ఏజెంట్ శేషగిరిరావుపై పిన్నెల్లి దాడి చేశారు. ఈ విషయాన్ని గత 30 రోజులుగా మీడియాలోనూ, సోషల్ మీడియాలోనూ చూస్తున్నాం.
ఎంతో బలంగా ప్రజల్లోకి వెళ్లిన ఈ విషయాన్ని కూడా తప్పుదోవ పట్టించేలా వ్యవహరించారు. దాక్కుని, బెయిల్ కోసం హైకోర్టులో ప్రయత్నించి, బెయిల్ రాకపోవడంతో తనంతట తానే లొంగిపోయారు. అలాంటి వ్యక్తిని నువ్వు పరామర్శించావు. అందుకే మేమేమీ విమర్శించడంలేదు. అతడు మంచివాడో, చెడ్డవాడో నాలుగుసార్లు గెలిచాడు, నీ వెంట తిరిగాడు కాబట్టి నువ్వు పరామర్శించడంలో తప్పులేదు. కానీ నువ్వు ఆ విషయాన్ని వదిలివేసి ముఖ్యమంత్రి చంద్రబాబుపైనా, టీడీపీ పైనా కొన్ని విమర్శలు చేయడమేంటి? మాచర్ల నియోజకవర్గం గురించి రాష్ట్ర ప్రజలకే కాదు, దేశం మొత్తానికీ తెలుసు... గత ఐదేళ్లుగా నరమేధం జరిగిన



నియోజకవర్గం ఏదైనా ఉందంటే అది మాచర్ల. టీడీపీ కార్యకర్తలపైనా, ప్రజలపైనా నాటి ఎమ్మెల్యే, అతడి సోదరుడు దాష్టీకాలకు పాల్పడ్డారు. తోట చంద్రయ్య అనే కార్యకర్తను నడిరోడ్డుపై ఏ విధంగా చంపారో అందరికీ తెలుసు. బొండా ఉమ, ఇతర టీడీపీ నేతలు పల్నాడు వస్తే వారిపై దాడి చేశారు. ఎన్టీఆర్ విగ్రహాలు ధ్వంసం చేశారు. ఈ ఐదేళ్లలో మాచర్లలో భయానక ఘటనలు జరగని రోజంటూ లేదు. ఈ దురాఘతాలను ఎంతో ఓర్పుతో భరించిన ప్రజలు ఇవాళ విముక్తులయ్యారు. ఆయనను, ఆయన సోదరుడ్ని తిరస్కరించి భారీ మెజారిటీతో టీడీపీ అభ్యర్థిని గెలిపించారు. ఎమ్మెల్యేగా ఉన్న అతడు ఈవీఎంను పగులగొట్టడం అందరూ చూశారు. అలాంటి వ్యక్తిని నువ్వు పరామర్శించడానికి వెళ్లావు. అంతవరకు ఉంటే ఫర్వాలేదు... కానీ నువ్వు అక్కడకి వెళ్లి అమ్మఒడి గురించి, ఇంకో విషయం గురించో మాట్లాడడం విడ్డూరంగా ఉంది. మా ప్రభుత్వం ఏర్పడి ఓ 20 రోజులైంది. 21వ రోజుకే ఈ ప్రభుత్వం ఏమీ చేయడంలేదనో, ఈ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందనో మాట్లాడుతున్నారు. జగన్ మోహన్ రెడ్డీ... నువ్వు ఐదేళ్లు సీఎంగా చేశావు. నీకు మనస్సాక్షి అనేది ఉంటే... నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో బయటికి వచ్చి చెప్పాలి. గత ఐదేళ్లలో సంక్షేమ కార్యక్రమాల నెపంతో రాష్ట్ర ఖజానాను లూటీ చేయడం తప్ప నువ్వు చేసిందేమీ లేదు. బటన్ నొక్కుతాను, బటన్ నొక్కుతాను అనడమే తప్ప, నువ్వు ఏ విధమైన అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించలేదు.
అభివృద్ధి విషయంలో నువ్వు, నీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైనట్టే. కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో నువ్వు విఫలమయ్యావు. నీ కేసుల భయంతో ఢిల్లీ టూర్లకు వెళ్లావే తప్ప, నిధుల విషయంలో ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు. రాష్ట్రంలోని ఖనిజాలను, వనరులను నీవాళ్లకు దోచిపెట్టావు. లిక్కర్ ద్వారా మీ సొంత ఖజానా పెంచుకున్నారు. మేం ఏదైతే మేనిఫెస్టోలో పెట్టామో, రాబోయే రోజుల్లో వాటిని నెరవేర్చేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మా ముఖ్యమంత్రి పదవి చేపట్టిన వెంటనే ఐదు అంశాలపై సంతకం పెట్టారు. నువ్వు ఏనాడైనా ఒక నిరుద్యోగికి ఉద్యోగం ఇచ్చావా? డిగ్రీ, ఇంజినీరింగ్ చదివిన వాళ్లకు రూ.5 వేల వేతనంతో ఉద్యోగం ఇచ్చి బానిసలుగా మార్చుకున్న ఘనత నీకే సొంతం. ఇంజినీరింగ్ చదివిన వాళ్లను మరెక్కడికీ వెళ్లనివ్వకుండా, రూ.5 వేలతో కట్టిపడేసి మీ పార్టీకి పబ్లిసిటీ కోసం వాళ్లతో ఊడిగం చేయించుకున్నారు. పల్లెల్లో మీరు అభివృద్ధి చేసిందేమీ లేదు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. గత ఐదేళ్లలో రైతులను, వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసిన ఘనత నీకే దక్కుతుంది" అంటూ రాంప్రసాద్ రెడ్డి ధ్వజమెత్తారు.